


## ఆర్‌అండ్‌ఆర్ కాలనీల గ్రామాల మ్యాప్‌లు సిద్ధం చేయాలి

### -కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలు నివసిస్తున్న గజ్వేల్ అర్‌అండ్‌అర్ కాలనీ వాసుల సమస్యలు ప్రభుత్వం అదేశించిన విధంగా తప్పకుండా పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మల్లన్నసాగర్ ముంపు గ్రామాలైన ఎర్రవెల్లి, సింగారం, ఏటిగడ్డకిష్టాపూర్, రాంపూర్, బ్రాహ్మణబంజారుపల్లి, లక్ష్మాపూర్, పల్లెపహాడ్, వేములఘాట్, కొండపోచమ్మ ముంపు గ్రామాలైన మామిడాల,బైలంపూర్, తానెదార్‌పల్లె గ్రామాల వారిగా అర్‌అండ్‌అర్ కాలనీలలో గ్రామ పంచాయతీ ఎన్నికలలోపు విలేజ్ మ్యాప్ తాయరు చేయాలని అధికారులకు సూచించారు. అర్‌అండ్‌అర్ కాలనీలో మౌలిక వసతుల కల్పన, ఓపెన్ ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ సైతం పూర్తి చేయాలన్నారు. శాఖల వారిగా ఏమైనా బకాయిలు ఉంటే నోట్ తయారీ చేసి పై అధికారులకు పంపాలన్నారు. సమావేశంలో అర్డీఓలు రమేష్‌బాబు,బన్సీలాల్, విద్యుత్ ఎస్‌ఈ మహేష్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యాధరి క్షేత్రంలో మూల నక్షత్ర విశేష పూజలు


ఆలయంలో లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్న మహిళలు

**వర్గల్, జనవరి 10 (ప్రభాతవార్త):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యాసరస్వతి క్షేత్రంలో బుధవారం మూల నక్షత్ర విశేష పూజలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా అమ్మవారికి విశేష పంచామృతాభిషేకం, చండీ హోమం, లక్ష పుష్పార్చన, లక్ష నామార్చన తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మొదటగా ఆలయ వ్యవస్థాపక చైర్మన్ బ్రహ్మశ్రీ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి మూల నక్షత్ర మహోత్సవానికి అంకురార్పణ చేశారు. మూల నక్షత్ర వేడుకలకు భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు అమ్మవారి నామస్మరణతో మారుమ్రోగాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహాప్రసాదం అందజేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఇటువంటి అసౌకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో ఆలయ వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## 12న సిద్దిపేటలో జిల్లా స్వేరో నెట్‌వర్క్ నూతన కార్యవర్గ ఎన్నికలు

**సిద్దిపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త :**
అక్షరం, అరోగ్యం, అర్థికం అనే లక్ష్యంతో పని చేస్తున్న స్వేరో నెట్‌వర్క్ జిల్లా ఎన్నికలు ఈనెల 12న సిద్దిపేటలో నిర్వహించడం జరుగుతుందని స్వేరోస్ నెట్‌వర్క్ జిల్లా కో-అర్డినేట్ ఉప్పలేటీ బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుర్ర సురేష్‌కుమార్‌లు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని స్వేరో సభ్యత్వం కలిగిన ప్రతి సభ్యుడు ఎన్నికలలో పాల్గొనాలని కోరారు. భావితరానికి జ్ఞానం అనే వెలుగును నింపేందుకు స్వేరో నెట్‌వర్క్ పని చేస్తుందన్నారు. జిల్లాలో స్వేరో అయినవారు సభ్యత్వం తీసుకొని వారు ఎన్నికల అనంతరం సభ్యత్వం పొందే అవకాశం ఉందన్నారు. పూర్తి వివరాలకు 9441785161, 9177591717 నంబర్లను సంప్రదించాలన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ రాజర్షిషా



ఇంటర్ విద్యార్థుల కోసం సబ్జెక్ట్ కౌన్సిలర్స్ తయారు చేసిన ప్రత్యేక బేసిక్ లెర్నింగ్ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జనవరి10 ప్రభాతవార్త:**
ఇంటర్‌లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మెదక్ జిల్లాను ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా ఇంటర్ కళాశాల అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఇంటర్ కళాశాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, సబ్జెక్ట్ కౌన్సిలర్స్ తయారు చేసిన ప్రత్యేక బేసిక్ లెర్నింగ్ మెటీరియల్‌ను ఆవిష్కరించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, ప్రైవేట్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకి అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు దగ్గరగా ఉన్నాయని, మెదక్ జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరంలో పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు 6,506 మంది, రెండవ సంవత్సరంలో పరీక్షలు రాసే విద్యార్థులు 6,653 మంది మొత్తం 13,159 మంది పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు సమిష్టిగా ఇంటర్‌లో మంచి ఫలితాల కోసం ప్రయత్నం చేయాలన్నారు. విద్యార్థులు ఫోన్ ఇతర సోషల్ మీడియాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కష్టానికి ఫలితం అందించాలన్నారు. మెదక్ జిల్లాలో ఉన్న 63 ఇంటర్ కళాశాలల్లో విద్యార్థులను ఏ,బీ,సీ,డీ గ్రూప్‌లుగా విభజించమని, సీ,డీ గ్రూప్‌ల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఏ,బీ,సీ,డీ గ్రూపుల వారిగా విద్యార్థులను వాట్సాప్ గ్రూప్‌లు విభజించి నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇంటర్ విద్యార్థులకు స్పెషల్ స్టడీ అవర్స్, స్పెషల్ స్లీప్ టెస్ట్‌లు నిర్వహిస్తామన్నారు. ఉదయం 5 గంటలకు విద్యార్థులను నిద్ర లేపి చదివించాలని పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి స్టడీ మెటీరియల్ అందిస్తున్నామన్నారు. చదువుల్లో వెనకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత కోసం సబ్జెక్ట్ వారీగా అర్హులైన అనుభవం గల సబ్జెక్ట్ నిపుణులు శ్రద్ధ చూపాలన్నారు. డ్రాప్‌ఔట్ శాతం తగ్గించాలని కళాశాల అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ మాట్లాడుతూ 2023-2024 విద్యా సంవత్సరానికి సంబంధించి పోస్ట్ మెట్రిక్ ఉపకార వేతనాల కోసం ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు 31 జనవరి, 2024 లోపు దరకాస్తు చేసుకోవాలన్నారు. ఫ్రెష్ విద్యార్థులు కులము, ఆదాయం, బ్యాంక్ పాస్ బుక్ పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు, బోనాఫైడ్ సర్టిఫికెట్, చదువుతున్న కోర్స్‌కు సంబంధించి ధృవపత్రాలతో ఈపాస్.సీజీజీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సంబంధిత కళాశాలల యాజమాన్యం తమ కళాశాలయందలి అర్హత గల విద్యార్థులు అందరితో దరఖాస్తు చేయించి హార్డ్ కాపీలు సంబంధిత సంక్షేమ శాఖ జిల్లా కార్యాలయానికి పంపాలన్నారు. ఉపకార వేతనాల లాగిన్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, లాగిన్‌లను ప్రిన్సిపాళ్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి సత్యనారాయణ, ఎస్సీ అభివృద్ధి అధికారి విజయలక్ష్మీ, ప్రన్సిపాల్ కౌన్సిలర్స్ అవనీష్‌రెడ్డి, శశిధర్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీదేవి, కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# జయంత్యోత్సవాలకు ముస్తాబవుతున్న సిద్ధివినాయకుడు

### -12 నుంచి 15 వరకు 224వ జయంతి ఉత్సవాలు

**న్యాల్‌కల్, 18, ప్రభాతవార్త :**
"కార్యం మే సిద్ధిమాయాంతు ప్రసన్నే త్వయిధాతరి! విఘ్నాన్నిరి నాశమాయాంతు సర్వాణి సురనాయక!!" అంటూ ప్రతి శుభకార్యానికి ముందు ప్రతి హైందవుడు తమ పనులకు విఘ్నములు కలుగకుండా చూడాలని గణనాథున్ని వేడుకుంటారు. అరుదుగా ఉండే గజానథుని ఆలయాలు మండలంలో 3 గ్రామాల్లో స్వయంభూవుగా (రేజింతల్, హద్నూర్, చీకూర్తి) కొలువుదీరి ఉన్నాడు. మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులో 223 సంవత్సరాల క్రితం స్వయంభూవుగా ఉద్భవించిన శ్రీ సిద్ధివినాయకుడికి224వ జయంతోత్సవాలను ఈ నెల 12నుంచి 15వ తారీఖు వరకు న్విహించేందుకు ఆలయ కమిటి బాధ్యులు సన్నద్ధమయ్యారు.శ్రీ పరమహంస పార్విరాజకా చార్య జగద్గురు శ్రీ శంకరా చార్య కంచి కామకోటి పీఠం ఆధీనంలో కొనసాగుతున్న శ్రీ సిద్ధివినాయక ఆలయానికి పలు ప్రత్యేకతలు ఉన్నాయి. ఆలయంలోని విగ్రహం దక్షిణ ముఖానికి ఉండటం ఒక ప్రత్యేకత అయితే విగ్రహానికి చందన లేపనం చేయడం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు. ఆలయానికి కులమతాలకు అతీతంగా అందరు చేరుకుని దర్శనం చేసుకోవడం ఇక్కడ మరో విశేషం. ఆలయంలోని విగ్రహ పరిమాణం పెరుగుతోందని భక్తులు, అర్చకులు అంటున్నారు. గతంలో విగ్రహానికి చేయించిన కిరీటం ప్రస్తుతం సరిపోకపోవడమే ఇందుకు ఉదహరించవచ్చు.

**ఆలయంలో విగ్రహం ఉద్భవించిన తీరు...**

ఆలయంలో విగ్రహం ఉద్భవించిన తీరును మరాఠి గ్రంథం 'లఘు భక్తి విజయ' ఆధారంగా పరిశీలిస్తే...కర్ణాటకలోని చింతల్‌గిరి గ్రామానికి చెందిన శ్రీ వెంకటేశ్వరజ్యోషి గణపతి, వేంకటేశ్వరుని ఉపాసకులు. ప్రతి ఏడాది ఏడు కొండలపై పద్మావతి సమేతంగా కొలువుదీరిన శ్రీనివాసున్ని దర్శించుకునేందుకు పాదయాత్రన చేరుకుని దర్శించుకునేవారు. ఈ క్రమంలో ఏడుకొండలకు వెళుతున్న క్రమంలో రేజింతల్ గ్రామ శివారులోకి చేరుకోగానే పుష్య మాసం శుద్ధ చవతి రావడంతో గణపతి ఉపాసకులైన జ్యోషివారు నియమనిష్టలతో గణేషునిపూజించడం ప్రారంభించారు. పూజలకు ప్రసన్నుడైన వినాయకుడు భూమిని చీల్చుకుని చిన్న రూపంలో స్వయంభూవుగా ఉద్భవించాడు. నాటి నుంచి అక్కడే పూజలందుకుంటూ దినదినాభివృద్ధి అన్నట్లుగా విగ్రహ పరిమాణం పెరుగుతూవస్తోంది.


ఆలయంలో పూజలందుకుంటున్న స్వయంభూవు సిద్ధివినాయకుడు

**జయంతి కార్యక్రమం వివరాలు...**

జనవరి 12వ తేదీ నుంచి 15వ తారీఖు వరకు ఆలయంలో 224వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని కొనసాగే పూజా కార్యక్రమ వివరాలు... 12న ఉదయం 6గంటల నుంచి వేద ఘోషం, దీప ప్రజ్వలన, స్వస్తి పుణ్యాహవాచనం, మాతృకా పూజ, ఆచార్య ఋత్వికవర్ణము, ఉదయం 8.30 గంటలకు స్వామి వారికి అభిషేకం, ఉదయం 9 గంటలకు యాగశాల ప్రవేశము, దేవత ఆవాహనము, మంటపారాధన, అగ్నిస్థాపన ఉదయం 10.30 గంటలకు గణపతి హోమములు, శతచండీ హోమములు, మధ్యాహ్నం 2 గంటలకుమహా మంగళహారతి, తీర్థప్రసాదవితరణ కారనక్రమాలు ఉంటాయన్నారు. 13న ఉదయం స్వామి వారికి అభిషేకం, ఉదయం 9,30 గంటలలకు లక్ష పుష్పార్చన, ఉదయం 100.30 గంటల నుంచి గణపతి హోమములు, శతచండీ హోమములు, మధ్యాహ్నం 2 గంటలకు మహానైవేద్యం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. 14న ఉదయం స్వామి వారికి విశేష ఫలపంచామృత అభిషేకం, ఉదయం 10.30 గంటలకు గణపతి హోమములు, శతచండీ హోమములు, హోమ సమాప్తి మధ్యాహ్నం 2.21 గంటలకు మహాపూర్ణాహుతి, మహా నైవేద్యం, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. 15న ఉదయం స్వామి వారికి అభిషేకం, ఉదయం 9 గంటలకు శ్రీ సిద్ధి బుద్ధి సమేత సిద్ధి వినాయక స్వామికి సామూహిక కళ్యాణ మహోత్సవం, మధ్యాహ్నం 12 గంటలకుమహా మంగళ హారతి నిర్వహించి ఉత్సవాలను ముగిస్తామని ఆలయ కమిటి అధ్యక్షులు అశోక్ రేజింతల్, కార్యదర్శి అల్లాడి నర్సింలు, ఆలయ అర్చకులు మోహన్‌రావు, వినోద్, ప్రకాశ్, వెంకటేశ్, పురుషోత్తం జ్యోషిలు పేర్కొన్నారు.

## అయిల్‌ఫామ్ సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలి


అయిల్‌ఫామ్ తోటను పరిశీలిస్తున్న అధికారులు

**కొముదవెల్లి, జనవరి 10, ప్రభాతవార్త:**
అయిల్‌ఫామ్ సాగుతో అధిక లాభాలు ఉన్నాయని ప్రతి రైతు అయిల్‌ఫామ్ తోటలను సాగు చేయడానికి ఉత్సహంతో ముందుకు రావాలని ఉద్యాన వనశాఖ అధికారి పాండరి అన్నారు. మండల పరిధిలోని ఐనాపూర్‌లో బుధవారం అయిల్‌ఫామ్ పంట సాగుపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు 90 శాతం సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం సబ్సిడీ ఉంటుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉన్న రైతులకు అ పథకం ద్వారా పంట సాగు ఖర్చు ఒక ఎకరానికి రూ.2 వేలు, ఉద్యాన శాఖ ద్వారా రూ. 2200 మొత్తం రూ.4200 అందించడం జరుగుతుందన్నారు. పంట సాగు చేసిన తర్వాత 4 యేండ్లకు మొదటి దిగుబడి వస్తుందన్నారు. 4 యేండ్ల వరకు అయిల్‌ఫామ్ తోటలో అంతర పంటగా ఇతర పంటలు పత్తి, కంది, మొక్కజొన్న తదితర పంటలను సాగు చేసుకోవచ్చునని తెలిపారు. అయిల్‌ఫామ్ సాగుపై అసక్తి ఉన్న రైతులు వ్యవసాయశాఖ విస్తరణ అధికారి లేదా అయిల్‌ఫెడ్ ఫీల్డ్ అఫీసర్‌ను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవనశాఖ అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే సునీతారెడ్డి


.మాజీ మంత్రి కెటిఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేస్తున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్,జనవరి 10.ప్రభాతవార్త:**
మాజీ మంత్రి కెటిఆర్ ను హైరదాబాద్ లోని తెలంగాణా భవన్‌లో బుదవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి మర్యాధ పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆమె మాజీ మంత్రి కెటిఆర్ కు పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ ఎంపి స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఆయన సూచించినట్లు తెలిపారు.బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని గుర్తు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాగ్సాన్‌పల్లి సర్పంచ్ ఎల్లం, ముత్రాజ్‌పల్లి ఎంపిటీసీ గుంజరి ప్రవీణ్,శ్రీనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -రెవిన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 10, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూములు, చెరువులు, నీటి వనరుల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో రెవిన్యూ, నీటి పారుదల అటవీ, మత్స్య, వ్యవసాయ, హెచ్ ఎండిఏ, షుగర్‌కేన్ తదతర శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. జిల్లా పరిషత్ సమవేశంలో ప్రజా ప్రతినిధులు లేవనెత్తన అంశాలపై కలెక్టర్ ఆయా శాఖల అధికారులతో బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాలను ఒక్కో జిల్లా అధికారి ఒక్కో వసతి గృహానికి ప్రత్యేక అధికారిగా నియమించాలన్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాల్నారు. జహీరాబాద్ ట్రైడెంట్ చక్కర కర్మాగారం రైతులకు చెల్లించాల్సిన బకాయిలపై తీసుకున్న చర్యలపై కర్మాగారం అసిస్టెంట్ కమిషర్‌ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మాధురి డిఆర్ఓ, ఆర్‌డిఓలు, అధికారులు పాల్గొన్నారు.

# స్పష్టమైన ఓటరు జాబితాను రూపొందించాలి

### -డూప్లికేట్ ఓటర్లపై దృష్టి సారించాలి
### -ఎన్నికల అధికారులకు కలెక్టర్ సూచన


ఎన్నికల అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ వల్లూరి క్రాంతి

**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 10, ప్రభాతవార్త:**
ఓటరు జాబితాలో తప్పులు లేకుండా జాబితాను రూపొందించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అదనపు కలెక్టర్లతో కలిసి ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలతో ఓటరు జాబితా రూపకల్పనపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 22 వరకు క్లేమ్స్, అబ్జెక్షన్‌లను స్వీకరించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి వారు ఓటరుగా నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్హులందరికి ఓటు హక్కు ఉండేలా చూడాలన్నారు. ఫారం 7, ఫారం 8ల పరిశీలన పూర్తి చేసి ఆన్‌లైన్ పూర్తి చేయాలని సూచించారు. ఈఆర్వోలు డూప్లికేట్ ఓటర్లపై దృష్టి సారించాలన్నారు. ఫారం ప్రాసెస్ ప్రధానమైనదని, ఎలాంటి పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. 25 సంవత్సరాలకు పైబడిని ఆరు ఫారం 6 ద్వారా నమోదైనప్పుడు గతంలో వారు ఓటరుగా ఉన్నారా లేదా అని క్షుణంగా పరిశీలించాలన్నారు. తొలగించిన ఓటర్లకు సంబంధించి సరైన రుజువులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి పూర్తి వివరాలు వివరించాలన్నారు. ఈ నెల 20, 21వ తారీఖులలో జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో స్పెషల్ క్యాంపెఇన్ డేస్ నిర్వహించడం జరుగుతుం దని అందుకు బిఎల్‌లోలు అందుబాటులో ఉంటారని వివరించారు. సదరు విషయంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్ఓ నగేష్, 5 నియోజకవర్గాల ఈఆర్ఓలు, ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత మహిళలతోనే నవ సమాజ నిర్మాణం

### -బేటీ బచావో, బేటీ పడావోపై అవగాహన

**సంగారెడ్డి టౌన్, జనవరి 10, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాల (ఎ)లో బుధవారం బేటీ బచావో, బేతా పడావో కార్యక్రమంపై అవగాహన నిర్వహించారు. స్త్రీ శిశు, వికలాంగ, వృద్దాప్య శాఖల ఆధ్వర్యంలో తారా కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల సహకారంతో నిర్వహించిన బేతా బచావో బేటీ పడావోపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్ పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులకు ఎదురవుతున్న సమస్యలను ఉపాధ్యాయులు, లేదా తమ తల్లిదండ్రులతో చెప్పుకుని పరిష్కరించుకోవాలని, తొందర పాటు నిర్ణయాలకు దూరంగా ఉండాలన్నారు. డిషనల్ ఎస్‌పి మాట్లాడుతూ లక్షాలను ఏర్పాటు చేసుకుని వాటికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని ఉన్నతులుగా ఎదిగేందుకు చొరవ చూపాలన్నారు. బాల్య వివాహాలు, స్త్రీల అక్రమ రవాణా లాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలన్నారు. బాలికలను చదువుకుంటేనే నమ సమాజ నిర్మాణం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఓ ఎల్లయ్య, జిల్లా సంక్షేమ అధికారిణి సిహెచ్ సంధ్యారాణి, జిల్లా యువజన, క్రీడల అధికారి రామ్‌చందర్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, డబ్లుఈసి కన్వీనర్ సుమతదేవి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రవీణ, అధ్యాపకులు డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ సిద్ధు, శివదీప్తి, డాక్టర్ అభిజిత్, ఎన్ఎస్ఎస్ అధికారి మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కరస్‌గుత్తిలో ముగిసిన సప్తహా భజనలు


కరస్‌గుత్తిలో బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

**నాగల్‌గిద్ద, జనవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని కరస్‌గుత్తి గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న సప్తహా భజనలు బుధవారంతో ముగిసాయి. ముగ్దలన మహారాజ్ ఆధ్వర్యంలో సాగిన సప్తహా భజనలు భక్తి శ్రద్ధలతో ముగిసాయి. సప్తహా ముగింపును పురస్కరించుకుని గ్రామస్థులు భోనాలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముగింపు ఉత్సవాలకు చేరుకున్న భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. చిన్నా పెద్ద, ఆడ మగ తేడా లేకుండా ఉత్సాహంగా ఆటలు ఆడుకుంటూ పాటలు పాడుకుంటూ సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గురుస్వామి, దర్శన్ , గ్రామ సర్పంచ్ సంజీవరెడ్డి, గ్రామస్థులు రమేష్‌రావు, గంగారెడ్డి, శ్రీనివాసరావు, అశోక్ పాటిల్, సునీల్‌రావు, సచిన్, రవి, అనిల్, రమేష్, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## పండగ పూట జర జాగ్రత్త

**జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:**
సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని పట్టణ ప్రజలు తమ స్వగ్రామాలకు వెళితే తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిఐ రాజు సూచించారు. బుధవారం సిఐ రాజు ఒక ప్రకటన విడుదల చేశారు. బంగారు నగలు, విలువై ఆభరణాలు బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని సూచించారు. విలువైన బంగారు ఆభరణాలు. నగదు ఇంట్లో దాచిపెట్టుకుని తాళం వేసి వెళ్లకూడదన్నారు. ఇంటికి తాళం వేసి వెళ్లాల్సి వస్తే పోలీసు ఠాణాలో సమాచారం అందంచాలని సూచించారు. అపార్ట్‌మెంట్, భవనాల్లో సిసి కెమెరాలు భిగించుకోవాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు కానవస్తే పోలీసులకు సమాచారం అందించాలని వివరించారు. అపరిచిత వ్యక్తులకు ఇంటిని అద్దెకు ఇస్తున్నప్పుడు ఆధార్ కార్డులను, ఇతర ఐడి కార్డులను పరిశీలించాలన్నారు. అపరిచిత వ్యక్తుల నుంచి ఫోన్ వస్తే బ్యాంక్ వివరాఉ, ఓటిపిలు, ఏటిఎంలకు సంబంధించిన సమాచారం ఇవ్వకూడన్నారు.

## బైండ్ల సంఘం నూతన జిల్లా కార్యవర్గం ఎన్నిక



నియామకం పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, జనవరి 10, ప్రభాతవార్త :** బైండ్ల భవనయ సంఘం సిద్దిపేట జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న స్వామి దేవాలయం అవరణలో బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బైండ్ల భవనీయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏదుల్ల గౌరీశంకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరుపుల భాస్కర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ బైండ్ల జాతి అభ్యున్నతికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. బైండ్లల అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేస్తామన్నారు. అధ్యక్షులుగా మారపాక శివ, ప్రధాన కార్యదర్శిగా మిట్టపల్లి భరత్‌కుమార్‌లను ఎన్నుకున్నారు. అలాగే గౌరవా సలహాదారులుగా మిట్టపల్లి రాజయ్య, బచ్చుల నర్సయ్య, ఉపాధ్యక్షులుగా ఉప్పునూతల పరశురాములు, వేముగంటి కుమారస్వామి, సంయుక్త కార్యదరు ్శలుగా ఉప్ప నూతల ప్రశాంత్, దుబ్బాసి రజనీకాంత్, మిట్టపల్లి ప్రసాద్, బచ్చుల శంకర్, వేముగంటి రాజు, కోశాధికారిగా మిట్టపల్లి రాంబాబు, సహాయ కార్యదర్శులుగా బచ్చులి బిక్షపతి, ఉప్పునూతల బాలకృష్ణ, దుబ్బాసి రాజు, దబ్బేట రమేష్, వేముగంటి వెంకటేష్, దుబ్బాసి రమేష్, కార్యవర్గ సభ్యులుగా వేముగంటి శ్రీను, దుబ్బాసి సాయిలు, మిట్టపల్లి నర్సయ్య, వేముగంటి సాయిశంకర్, మిట్టపల్లి రవి, బచ్చులి అంజిలను ఎన్నుకున్నారు. తమపై నమ్మకం ఉంచి పదవులు అప్పగించిన రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్, భాస్కర్, ఉపాధ్యక్షులు మిట్టపల్లి గణేష్, కార్యదర్శి ఉప్పునూతల నర్సింగరావు, బైండ్ల కుల ప్రతినిధులకు నూతన కార్యవర్గం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బైండ్ల కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## టిఎన్జీవోస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

**సిద్దిపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ అవరణలో బుధవారం టిఎన్జీవోస్ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలను జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగర్వాల్, శ్రీనివాస్‌రెడ్డిలు వీక్షించారు. ఎంతో నైపుణ్యంతో వేసిన ముగ్గులలో ఉన్న మెసేజ్‌ను అయా శాఖల మహిళ ఉద్యోగులు అదనపు కలెక్టర్లుకు వివరించారు. ఒక చక్కటి మెసేజ్ ఇచ్చేలా ముగ్గులు వేసి అందరికీ అదనపు కలెక్టర్లు అభినందనలు తెలిపారు. సంక్రాంతి సంబరాలలో భాగంగా మహిళ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు నిర్వహించిన టిఎన్జీవోస్‌ను అభినందించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళ ఉద్యోగికి బహుమతులను అందించినట్లు టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కొమాండ్ల విక్రమ్‌రెడ్డిలు తెలిపారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ, నరేష్, నగేష్, వినయసుకుమారి, జెబినా సుల్తానా, అరుణ, అనురాధ, జమునరాణి, శ్వేత, సుజాత, సాయి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లపూర్‌లో క్రికెట్ టౌర్నమెంట్ ప్రారంభం

**నాగల్‌గిద్ద, జనవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని అల్లపూర్ గ్రామంలో బుధవారం క్రికెట్ టౌర్నమెంట్‌ను డిసిసి నాయకులు పట్లోళ్ల సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపిపి చాందిని బాయి, నాయకులు కర్ర రమేష్ చౌహాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు పండరెడ్డి, రాంశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిలో జిల్లా స్థాయి వకృత్వ పోటీలు

**నర్సాపూర్, జనవరి 10.ప్రభాతవార్త:** భారత యువజన వ్యవహారాల ,క్రీడల మంత్రిత్వ శాఖ, మెదక్ నెహ్రు యువ కేంద్ర ,నర్సాపూర్ బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త అధ్వర్యంలో బుదవారం జిల్లా స్థాయి వకృత్వ పోటీలను నిర్వహించడం జరిగిందని బివిఆర్ఐటి కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబె తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైభారత్ వికసిత్ బారత్ 2047 అనె ఆంశం పై జిల్లా స్థాయి వకృత్వ పోటీలకు 15 నుండి 29 సంవత్సరాల వయస్సుగల వారైఉండాలని అదేవిదంగా 7 నిమిషాల వ్యవధిలో మైభారత్ వికసిత్ బారత్ 2047 అనే వైవిధ్య సమకాళిన ఆంశాల మీద ఇంగ్లీష్, హింది, తెలుగు బాషల్లో యువత ప్రసంగించారని తెలిపారు. ఈ జిల్లా స్థాయి పోటీల్లో గెలిచిన విజేతలను రాష్ట్ర స్తాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు జిల్లా స్థాయిలో మొదటి బహుమతి నివేదితకు రాగా ,రెండవ బహుమతి రిని గెలుచుకోగా మూడవ బహుమతి మరియు రమేశ్‌లు గెలుచుకున్నారని జిల్లా కార్యక్రమ అధికారి జి.కిరణ్‌కుమార్ తెలిపారు.జిల్లా స్థాయి లో గెలిచిన యువతకు బారత ప్రభుత్వం వారి ప్రశంసా పత్రం, మెమోంటోలు అందించారు.ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన యువతను రాష్ట్ర స్తాయి పోటీల్లో పాల్గొననున్నారని అన్నారు.కాగా రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి 1లక్ష రూపాయిలు కాగా ,రెండవ బహుమతి 50 వేలు, మూడవ బహుమతికి 25 వేలు ఇద్దరికి అందించడం జరుగుతుందని జిల్లా కార్యక్రమ అధికారి జి.కిరణ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలోఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారులు రాజు, ప్రమోద్,న్యాయనిర్ణేతలు పాల్గొన్నారు.

### మంత్రి జూపల్లికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నదిగామ, జనవరి 10, ప్రభాత వార్త:** నంది గామ మండల కనహాశాంతివనంకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ప్రొహిబిషన్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావుకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బుధవారం ఘన స్వాగతం పలికారు. మంత్రిగా మొదటిసా రిగా కనహ శాంతివనానికి వచ్చిన ఆయనకు పూలబొకే ఇచ్చి సాదార పూర్వకంగా ఆహ్వానిం చారు. ఎమ్మెల్యే వెంటన ఉమ్మడి మండలాలల మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్, నందిగామ కొత్తూ రు కాంగ్రెస్ మండల పార్టీల అధ్యక్షుడు జంగ నరసింహులు యాదవ్, జి హరినాథ్‌రెడ్డి, కొత్తూరు మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్ కాంగ్రెస్ నాయకుల పాల్గొన్నారు.


### అవసరాలకు అనుగుణంగా ఉపకరణాలు అందిస్తుంది

శామీర్‌పేట జనవరి10,ప్రభాతవార్త : ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటైన ఎల్జీ ఎక్విప్మెంట్స్ మయామిలోని అత్యాధునిక ఫిట్నెస్ స్టూడియో ఎయిర్ ల్యాబ్ ఫిట్నెస్ తన కస్టమర్లకు బలం కండిషనింగ్ అందించడానికి హెచ్ఐటిటి తరగతులు నిర్వహించి సహనశక్తి లాభాలను వేగవంతం చేయడానికి అవసరమైన ఉపకరణాలను అందించింది.సీఈఓ వరుణ్ జై వరదరాజ్ మాట్లాడుతూ....ఎల్జీ వేగవంతమైన పునరుద్ధరణ ప్రక్రియను నిర్ధారిస్తు ఏకైక సంస్థగా నిలిచిందని వెల్లడించారు.

# హంతకులకు జీవిత ఖైదు

**రామచంద్రాపురం, జనవరి 10, ప్రభాతవార్త:** తన భార్యతో అసభ్యంగా ప్రవర్తించాడన్న కోపంతో భార్య భర్తలు సదరు వ్యక్తిని హత్య చేసిన కేసులో హంతకులైన భార్య భర్తలకు జీవిత ఖైదు విదిస్తూ బుధవారం న్యాయమూర్తి తీర్పును వెలువరించారు. రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం... 2020 నవంబరు 8న రాత్రి 11.30 గంటల సమయంలో రామచంద్రాపురంలోని ఫాదర్ పాఠశాల సమీపంలో కనుకుంటా గ్రామానికి చెందిన తుకారాం కృష్ణవేణితో అసభ్యంగా ప్రవర్తించాడన్న కోపంతో కృష్ణవేణి భర్త గోసాయి కృష్ణ తన భార్య కృష్ణవేణితో కలిఇ తుకారంను కట్టెలతో, ఇటుకలతో కొట్టి చంపారన్నారు. రామచంద్రాపురం పోలీసులు సదరు కేసులో పరిశోధన చేసి నిందితులు గోసాయి కృష్ణ, కృష్ణవేణిలపై కేసు నమోదు చేసి నిందితులను కోర్టులో హాజరుపర్చారన్నారు. బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని 2వ అడీషనల్ కోర్టు న్యాయమూర్తి సునీత రవీందర్‌రెడ్డి కేసు పూర్వాపరాలను పరిశీలించి నింధితులు ఇద్దరికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును వెలువరించారన్నారు. హత్య కేసులో పరిశోధన అధికారి, ఇన్స్‌నింధితులకు శిక్ష పడేలా సహకరించిన పెక్టర్ జగదీశ్వర్, ఎస్‌హెచ్‌ఓ నరేందర్‌రెడ్డి, కోర్టు సిబ్బంది నర్సింలు, శివలింగ ప్రసాద్‌లను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

## కొనసాగుతున్న ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియ



ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న మల్లేశం

**ధారూర్, జనవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని 32 గ్రామపంచాయతీలో ప్రజాపాలన దరఖాస్తులు 12,728,ఇతర ఫిర్యాదు దరఖాస్తులు 2445 స్వీకరించినట్లు మండల ప్రత్యేక అధికారి మల్లేశం తెలిపారు. బుధవారం ఎంపిడివో కార్యాలయం స్త్రీ శక్తి భవనంలో ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుల వివరాలను ఈ నెల 17లోగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఇప్పటివరకు పూర్తయిన దరఖాస్తులు మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లాఖాన్‌ను అండగగా 8659 అని ఆయన తెలియజేశారు. ఆయనతోపాటు ఎంపిడివో చెన్నారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

# నామినేటెడ్‌పై ఆశలు

- కాంగ్రెస్ నేతల ప్రయత్నాలు షురూ
- రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్లపై పలువురి గురి
- రంగారెడ్డి జిల్లాకు ఎక్కువ పదవులు వచ్చే అవకాశం
- జిల్లాలో ఎస్సీ,బిసీలకు ప్రాధాన్యం
- మంత్రులు,ఎమ్మెల్యేలకు టచ్‌లో సీనియర్ నేతలు



**రంగారెడ్డి ప్రతినిధి,జనవరి 10,ప్రభాతవార్త:** కాంగెస్ పార్టీలో నామినేటెడ్ పదవులపై హస్తం నేతల్లో ఆశ చిగిరిస్తున్నాయి. నెలరోజుల్లోపే రాష్ట్రసాయి కార్పొరేషన్‌కు చైర్మెన్ నియామకం,మిగిలిన నామినేటెడ్ పదవులకు నాయకుల ఎంపికను పూర్తి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో ఆశావహుల్లో హుషారు కనిపిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా ప్రకటించిన నేపద్యంలో నామినేటెడ్ పదవులను దక్కించుకునేందుకు నేతలు పావులు కదుపుతున్నారు.ఈ మేరకు రాష్ట్ర మంత్రులు,స్థానిక ఎమ్మెల్యే చూట్టు ప్రదక్షణలు చేస్తూన్నారు. రాష్ట్రంలోని కీలకమైన కార్పొరేషన్‌లో పాటు జిల్లా చైర్మెన్ పదవులపై కాంగ్రెస్ సీనియర్,ఇటీవల ఎమ్మెల్యేలకు అనుకులంగా పనిచేసిన పలువురు నాయకులు పదవులపై కన్నేశారు. ఇప్పటికే తదనుగుణంగా ప్రయత్నాలు మొదలుపెట్టారు.అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే టికెట్ కోరిన కొంత మంది నాయకులను అధిష్ఠాన పెద్దల సూచనలు,బుజ్జగింపులతో వెనక్కి తగ్గిన నేతలకు రాష్ట్రస్థాయి కార్పొరేషన్, జిల్లా స్థాయిలోను నామినేటెడ్ పదవుల రేసులో ఉన్నారు.జిల్లాలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడంలో ముఖ్యపాత్ర పోషించిన నాయకులు రాష్ట్రస్థాయి చైర్మెన్ పదవు కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

### ఆశావాహులు అనేకం

రంగారెడ్డి జిల్లాలో అనేక మంది అశావహులు అనేక మంది ఉన్నట్లు సమాచారం.మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ అశించి భంగపడ్డ సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి,మరో నేత బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాతనర్సింహ్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ద్యాప భాస్కర్‌రెడ్డి,ఎనుగు జంగారెడ్డి, ఎన్నికల ముందు బిఆర్ఎస్ పార్టీకి రాజీనమా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీపీ కె.రాఘవరెడ్డి,ఎస్టీ నాయకులు కృష్ణనాయక్‌లు రాష్ట్రస్థాయి పదవులు అశిస్తున్నారు.

కల్వకుర్తి నియోజకవర్గం నుండి పలువురు నేతలు ఎమ్మెల్సీ,కార్పొరేషన్ స్థాయి పదవుల కోసం పలువురు నేతలు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.తెలంగాణ ఉద్యమ నాయకులు ఠాకూర్ బాలాజీ సీంగ్,ఐక్యత ఫౌండేషన్ చైర్మెన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవులు అశిస్తున్నట్లు తెలుస్తుంది.అదేవిదంగా నియోజకవర్గం నుండి కల్వకుర్తి, వెల్దండ, మాడ్గుల,కడ్తాల్ మండలాల నాయకులు గట్టి ప్రయత్యాలు చేస్తున్నారు.

షాద్‌నగర్ నియోజకవర్గం నుండి మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీకి రాజీనా మ చేసి వీర్లపల్లి శంకర్ విజయంలో కీలక పాత్ర పోషిం చిన కీలక నేత చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సైతం రాష్ట్ర స్థా యి పదవి వస్తుందని నియోజకవర్గ నాయకులు భావి స్తున్నారు.

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుండి టిపిసీసీ సభ్యులు మర్రి నిరంజన్‌రెడ్డి,మల్‌రెడ్డి రాంరెడ్డి,చంద్రశేకర్‌గౌడ్ (శేకర్‌మామ)కొత్తకుర్మ శివకుమార్‌లు ఆశావాహులు ఉన్నారు. ఇదీ ఈలా ఉండగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గం చేవెళ్ల,రాజేందర్‌నగర్, శేరిలింగంపల్లి నుండి కనీసం ముగురు,నలుగురు రాష్ట్ర స్థాయి కార్పొ రేషన్ పదవులపై గురి పెటుకుని ఉన్నట్లుగా తెలుస్తుంది. ఆ లెక్కన చూసుకున్న జిల్లాలో పెద్ద సంఖ్య నామి నేటెడ్ పదవులకు ప్రయత్నాలు సాగిస్తుండడం గమ నార్హం. ఇక సామాజిక వర్గల సమీకరణంలో పదవులను దక్కించుకునేందుకు పలువురు నేతలు ప్రయత్నాలు సాగిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ అశించి పార్టీ విజయవకాశాలను పరిగణంలోకి తీసుకుని పలు స్థానలలో పోటినుండి తప్పుకున్నారు.ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటు కావడంతో కార్పొరేషన్ పదవుకోసం పట్టుబడు తున్నట్లు సమాచారం.

## గద్దర్‌కు కుటుంబానికి డిప్యూటీ సీఎం పరామర్శ



గద్దర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న డిప్యూటి సీఎం భట్టి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 10 ప్రభాతవార్త :** ప్రజాకవి, తెలంగాణ యుద్దనౌక గద్దర్ కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మేడ్చల్ మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి లక్ష్మారెడ్డిలతో కలిసి పరామర్శించారు.ప్రజానౌక గద్దర్ లేనిలోటు తీర్చలేనిదన్నారు. తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఉద్యమ కారుల కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## రైస్‌మిల్‌లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



రైస్‌మిల్స్‌ను తనిఖీ చేస్తున్న అదనపు కలెక్టర్

**తాండూరు, జనవరి 10, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ బుధవారం రైస్ మిల్స్‌ను తనిఖీ చేశారు. యాలాల మండలంలోని బాలాజీ, వెంకట పద్మావతి రైస్ మిల్స్‌ను అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రోజువారి లక్ష్యానికి అనుగుణంగా రైస్ మిల్లర్లు సిఎంఆర్ డెలివరి చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లు అందరూ గడువులోపు సీఎంఆర్‌ను ఎఫ్‌సీఐ చేరవేసేలా చూడాలని తెలిపారు. జనవరి 31లోపు వంద శాతం ఎఫ్‌సీఐ పూర్తి కావాలని మిల్లర్లకు సూచించారు. ఈ సందర్భంగా ధాన్యం స్టాక్, గన్ని బ్యాగుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బాలేశ్వర్‌గుప్తా తదితరులు ఉన్నారు.

# ఎంపీపీ అనితవిజయ్‌పై దాడి

**భర్త విజయ్ తలకు గాయం**
**మేడిగడ్డకు చెందిన వ్యక్తి దాడి**

**ఆమనగల్లు, జనవరి10, ప్రభాతవార్త:** ఆమనగల్లు ఎంపీపీ నేనావత్ అనిత, ఆమె భర్త విజయ్‌పై బుధవారం దాడి జరిగింది. దాడిలో ఎంపీపీ భర్త విజయ్ తలకు గాయమైంది. ఎంపీపీ స్వగ్రామం మేడిగడ్డ గ్రామానికి చెందిన రవిందర్‌నాయక్ దాడి చేసినట్లు బాధితురాలు ఎంపీపీ అనితవిజయ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాలలోకి వెళితే... మేడిగడ్డ గ్రామ సమీపంలో వెలసిన మౌంటేన్ వ్యూ వెంచర్ అనుమతుల విషయంలో రవిందర్‌నాయక్, అనితవిజయ్‌ల మధ్య తలెత్తిన వాగ్వావాదం చిలికిచిలికి గాలివానగా మారి ఘర్షణకు దారి తీసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఎంపీఓ శ్రీలత, సెక్రటరీ వెంకటయ్యల సమక్షంలోనే దాడి జరిగినట్లు తెలుస్తుంది. మేడిగడ్డతండా సమీపంలో 9ఎకరాల స్థలంలో రియల్‌ఎస్టేట్ వ్యాపారం నిమిత్తం వెంచర్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. విషయం తెలిసిన సెక్రటరీ ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచిస్తూ గతవారంలో వెంచర్ స్థలంలోని హద్దుల రాళ్ళను తొలగించారు. కాగా ఫాంల్యాండ్ పేరిట వెంచర్ వద్ద జెండాలు పాతి, రోడ్లు, ఇతరత్ర కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దీంతో గ్రామ సెక్రటరీ వెంకటయ్య, ఎంపిఓ శ్రీలతలు ఆస్థలం వద్దకు వెళ్ళి గ్రామపంచాయతీ సిబ్బంది సహాయంతో అక్కడ ఏర్పాటు చేసిన జెండాలను తొలగిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో రవిందర్‌నాయక్ అక్కడికి వచ్చి తొలగింపు చర్యలను వ్యతిరేకించినట్లు తెలిసింది. కాగా సెక్రటరీ వెంకటయ్య జరుగుతున్న తీరును అదే గ్రామంలో ఉన్న ఎంపీపీ అనితవిజయ్ దృష్టికి తీసుకుపోగా వెంటనే ఆమె అక్కడికి విచ్చేసినట్లు ఆమె భర్త విజయ్ తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా వెంచర్ ఏర్పాటు చేయడం సరికాదని వివరిస్తుండగా రవిందర్ నాయక్, ఎంపీపీ అనితవిజయ్‌ల మధ్య కొంత వాగ్వావాదం చోటుచేసుకుంది. ఈక్రమంలోనే రవిందర్‌నాయక్ తనపై రాయితో దాడి చేసి తలపై గాయపరిచగా, దాడి సమయంలో అనిత వస్త్రాలు చిరిగిపోయినట్లు విజయ్ తెలిపారు.విషయం తెలుసుకున్న ఎస్సై బల్‌రాంనాయక్ హుటాహుటిన మేడిగడ్డకు చేరుకుని రవిందర్‌నాయక్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టే షన్‌కు తరలించినట్లు తెలిసింది. కాగా రవిందర్‌నాయక్‌పై ఎంపీపీ అనితవిజయ్ ఆమనగల్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు గాయపడ్డ విజయ్‌ను కల్వకుర్తి ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్స అందించారు.



దాడిలో గాయపడిన భార్యాభర్తలు
ఎంపిపి అనిత,విజయ్

## మెరుగైన వైద్యసేవలు అందించాలి

**విధుల పట్ల అలసత్వం వహించరాదు**
**జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్‌రెడ్డి**

**చేవెళ్ల,జనవరి 10 ప్రభాతవార్త :** ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి వైద్యులకు సూచించారు.బుధవారం చేవెళ్ల పర్యటనలో భాగంగా చేవెళ్ల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి తనిఖీ చేశారు.ఆసుపత్రి పనితీరును సూపరింటెండెంట్ సోమశేఖర్, సీనియర్ వైద్యులు లక్ష్మికాంత్ రెడ్డిలను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆయన సాదారణంగా వైద్య పరీక్షలు చేసుకుని మందులను తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ఆర్డీవో సాయిరాం, తహసీల్దార్ కృష్ణ తదితరులున్నారు.



ఆసుపత్రి పనితీరును అడిగి తెలుసుకుంటున్న జిల్లా అదనపు కలెక్టర్ భూపాల్ రెడ్డి

## విద్యాప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఉపాధ్యాయులకు సూచన**




కలెక్టరు కార్యాలయంలో అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టరు సి.నారాయణరెడ్డి

**వికారాబాద్,జనవరి 10, ప్రభాతవార్త;** విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచించారు.బుధవారం నాడు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో మార్చిలో నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలపై మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను నిర్వహించి పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులకు కృషి చేయాలన్నారు. అదే విధంగా పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు.ప్రణాళికాబద్ధంగా విద్యా బోధనతో విద్యా ప్రమాణాలు మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు.గతంలో పదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత శాతం తక్కువగా రావడానికి గల కారణాలు అన్వేషిస్తూ,మంచి ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు చొరవ చూపాలని కలెక్టర్ తెలిపారు.ఉపాధ్యాయులు తలచుకుంటే నాణ్యమైన విద్యతోపాటు పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చునని కలెక్టర్ అన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉన్న పాఠశాలల్లో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేసుకోవాలని కలెక్టర్ డీఈఓకు సూచించారు.పరీక్షలు పకడ్బందీగా, కఠినంగా నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.పరీక్షల సమయంలో మండలాల అధికారుల ఎ విధుల్లో భాగస్వామ్యం చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిసిఇబి చైర్మన్ అనంతరెడ్డి, ఏసిజిఇ రామ్‌రెడ్డి, మండల విద్యాధికారులు,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# కల్తీ అల్లం పేస్టు తయారీ ముఠా అరెస్ట్

**ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు**
**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**వికారాబాద్,జనవరి 10, ప్రభాతవార్త;** కల్తీ అల్లం వెల్లుల్లీ ఫేస్టును తయ్యారు చేసే ముఠా పట్టుబడ్డారని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి తెలిపారు. బుధవారం నాడు వికారాబాద్ టౌన్ పోలీసు స్టేషన్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. వికారాబాద్ పట్టణ పరిధిలోని డైమండ్ హోటల్ దగ్గర వాహనాలని తనిఖీ చేస్తున్న క్రమంలో త్రీలీ ఆటోనెంబర్ టిఎస్06,యుబి 6749,లో ఒక వ్యక్తి హైఫై టేస్టి కింగ్ టైగర్ అనే పేరుతో కల్తీ అల్లం వెల్లుల్లీ ఫేస్టు డబ్బాలు గల కాటన్‌లను గుర్తించడం జరిగిందన్నారు. వాటిపై పోలీసులకు అనుమానం రావడంతో అతన్ని విచారించగా అసలు విషయం బయటపడిందని అన్నారు. ఆ ఇద్దరు వ్యక్తులో మనుషక్(51) అజిత్ చరన్య ఉన్నారు(35)లు అత్తాపూర్ నుండి వికారాబాద్‌కు కల్తీ అల్లం వెల్లుల్లీ ఫేస్టును విక్రయించడానికి గత కొంత కాలం నుండి తరలిస్తున్నట్లు తెలిపారు.ఇదే తరుణంగా మంగళవారం వికారాబాద్‌కు కల్తీ అల్లం వెల్లుల్లీని వికారాబాద్‌కు తరలిస్తుండగా పట్టుబడ్డట్లు తెలిపారు.కల్తీ అల్లం వెల్లుల్లీకి తయ్యారు చేయడానికి వెల్లుల్లీ పొట్టు,యాసిడ్స్,వివిధ రకాలైన కెమెకల్స్‌తో తయ్యారు చేస్తారని తెలిపారు. ఇది తయ్యారు చేసే అత్తపూర్‌లో కుడా తనిఖీలు చేయగా కల్తీ అల్లం వెల్లుల్లీ డబ్బలు,30 కాటన్లు,30 కేజీల అల్లం వెల్లుల్లీ ఫేస్టు 4 చిన్న డ్రమ్ములు, కెమెకల్స్, యాసిడ్స్‌ను సుమారు 11.14 క్వింటల్స్ కల్తీ అల్లం వెల్లుల్లీ ఫేస్టును స్వాదినం చేసుకోని సీజ్ చేయడం జరిగిందన్నారు. నకిలీ అల్లం వెల్లుల్లీ తయ్యారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుకున్న వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి పట్టుకున్నారు.ఈ విషయంపై అక్రమ దందా చేసే వ్యక్తులకు కల్లెం వేసి టాస్క్ ఫోర్సు ఎస్సై ప్రశాంత్ వర్ధన్‌ను జిల్లా ఎస్పీ ఎస్ కోటిరెడ్డి అభినందించారు.



వివరాలు వెల్లడిస్తున్న వికారాబాద్ ఎస్పీ ఎస్ కోటిరెడ్డి



పట్టుబడ్డ నకిలీ అల్లం వెల్లుల్లీ ఫేస్టు, కెమెకల్స్,యాసిడ్, డ్రమ్ములు

## పాఠశాలలో భోగిపళ్ళ కార్యక్రమం



పాఠశాలలో భోగిపళ్ళ వేడుకల దృశ్యం

**హుస్నాబాద్, జనవరి10, ప్రభాతవార్త**

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని నిర్వహించుకునే భోగిపళ్ళ కార్యక్రమాన్ని బుధవారం హుస్నాబాద్ కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తుగా పాఠశాల ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీ, ఎల్‌కెజి, యూకెజీ, 1వ తరగతి విద్యార్థులకు భోగిపళ్ళను తల్లితండ్రుల ఆధ్వర్యంలో అందజేసి మాట్లాడుతూ ఈ రేగుపళ్ళను పిల్లల తల పై పోయడం ద్వార శ్రీమన్నారాయణ ఆశీస్సులు లభించడంతో పాటు వారి చెడు దృష్టి తొలగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్, విద్యార్థుల తల్లితండ్రులు, అధ్యాపక బృధం పాల్గొన్నారు.

## జాతీయ యువజనోత్సవాలకు దేవక్కపల్లి గ్రామ యువకుడు

**బెజ్జంకి, జనవరి 10, ప్రభాతవార్త:**

యువజనోత్సవాలకు మండల పరిధిలోని దేవక్కపల్లి గ్రామానికి చెందిన సోరుపాక అనిల్‌కుమార్ ఎంపికైనట్లు జిల్లా నెహ్రు యువ కేంద్రం యువజన అధికారి మూల రంజిత్‌రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్‌కుమార్‌లు బుధవారం తెలిపారు. కేంద్ర ప్రభుత్వ యువజన క్రీడల మంత్రిత్వశాఖ అధ్వర్యంలో మహా రాష్ట్రంలోని నాసిక్‌లో ఈనెల 12 నుంచి 16 వరకు జరగనున్న 27వ జాతీయ యువజనోత్సవాలు జరుగున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో భాగంగా దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, వివిధ కళా రూపాల సాంస్కృతిక ప్రదర్శనతో పాటు జాతీయ సమైక్యత, సామాజిక అంశాలపై యువ చర్చాగోష్టి, యూత్ మీట్‌లో ప్రదర్శించనున్నారని తెలిపారు. ఈ ఉత్సవాలు దేశ ప్రధాని చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానితో పాటు పలువురు కేంద్ర మంత్రులు పాల్గొంటారని వారు వివరించారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, క్రీడా సామాగ్రి వితరణ

**బెజ్జంకి, జనవరి 10, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు బుధవారం సందర్శించి పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, క్రీడా సామాగ్రిని పంపిణీ చేసి మాట్లాడారు. పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. పాఠశాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టిపిసిసి వ్యవహారాల ఇంచార్జికి సన్మానం



దీపాదాస్ మున్షిని సన్మానిస్తున్న టిపిసిసి చేనేత విభాగం చైర్మన్ గూడూరి శ్రీనివాస్

**సిద్దిపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త:**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి, ఏఐసీసీ నాయకురాలు దీపాదాస్ మున్షిని హైదారాబాద్‌లోని గాంధీభవన్‌లో బుధవారం టిపిసిసి చేనేత విభాగం చైర్మన్, సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గూడూరి శ్రీనివాస్(ఎస్టీడి) మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా దీపాదాస్ మున్షిని శాలువతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి నిరుపేదకు అందేలా చూడాలని అమె సూచించినట్లు గూడూరి శ్రీనివాస్ తెలిపారు. త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా పని చేయాలని కోరినట్లు అయన తెలిపారు.

## నేత్రదానంతో అంధులకు చూపును ప్రసాదించిన వారమవుతాం

### -వాసవీక్లబ్ నాయకులు గంప శ్రీనివాస్

**సిద్దిపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త :**

సిద్దిపేట వాసవీక్లబ్ అధ్వర్యంలో వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ నాయకులు కొర్తివాడ రాజేందర్ తండ్రి విశ్రాంత ఉపాధ్యాయులు కొర్తివాడ శేఖరం మరణించగా కుటుంబ సభ్యుల అనుమతితో నేత్రాలను బుధవారం సేకరించినట్లు వాసవీక్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సేకరించిన నేత్రలను ఎల్వి ప్రసాద్ ఐ బ్యాంక్‌కు పంపించినట్లు తెలిపారు. నేత్రదానం చేయడం వలన ఇద్దరి అంధులకు చూపును ప్రసాదించిన వారమవుతామని తెలిపారు. ఎవరైనా దురదృష్టావశాత్తు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి నేత్రదానం చేయాలని కోరారు. ఈ సందర్భంగా నేతద్రానం చేసిన కుటుంబీకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు కృష్ణమూర్తి, నేతి వేణుకుమార్, మంకాల శ్రీనివాస్, చింత రాజేంద్ర ప్రసాద్, చకలం రవి, అర్వపల్లి హరికిరణ్, లింగ శ్రీనివాస్, జైన సత్యం, శశాంక్, శివ్వ శ్రీనివాస్, సోమ శివకుమార్, సోమ వనజ, అయిత పురుషోత్తం, మర్యాల వీరేశం, చందా వేణుగోపాల్, బచ్చు రమేష్, అలయన్స్ క్లబ్ నాయకులు బెజగం అత్మరాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఏకపక్ష వైఖరిని విడనాడాలి

### -ఎల్ఐసి ఉద్యోగుల నిరసన

**జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న ఏకపక్ష వైఖరికి నిరసనగా పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు సంస్థ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం ఎల్ఐసి ఉద్యోగులు విధులను బహిష్కరించిన ఒక గంట పాటు సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో ఐసిఈయు సంఘం కార్యదర్శి అశోక్, ఉద్యోగులు బి మాణయ్య, చంటి, బి నర్సింలు, శ్రీనివాస్, వెంకట్‌రామన్, రామకృష్ణ, మధు, మోహన్ కృష్ణ, అలీం తదతరులు పాల్గొన్నారు.



ఎల్ఐసి కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

# అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించొద్దు

### -జీవో నెంబర్ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలి

### -ఏబీవీపీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏబీవీపీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి10 ప్రభాతవార్త:**

అగ్రికల్చర్ యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కేటాయించోద్దని, జీవో నెంబర్ 55ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మెదక్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం మెదక్ పట్టణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ వ్యవసాయ ఉద్యాన యూనివర్సిటీ భూములను హైకోర్టుకు కాటాయించవద్దని ఈ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీ అంటేనే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి వ్యవసాయ రంగానికి మేలు చేకూర్చి దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా మార్చేలా రైతులకు నష్టాలు జరగకుండా రైతులు పండించే ప్రతి పంటకు లాభం వచ్చే విధంగా నూతన వంగడాలను విత్తనాలపై పరిశోధనలు, అభివృద్ధి కోసం ఏర్పాటు చేయబడిందన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో 35 సంవత్సరాలుగా మెడిసన్ ప్లాంట్లు, వెజిటేబుల్ సీడ్స్ మొదలుగా వాటిపై ఎన్నో రకాల పరిశోధనలు జరిగి తెలంగాణ రాష్ట్రంలో రైతులు, రైతాంగాలను పటిష్టం చేయడానికి కృషి చేయడం జరుగుతుందని, కానీ నేడు ఆ ఆగ్రో బయోడైవర్సిటీలో దాదాపు 100 ఎకరాల భూమిని తీసుకోవడానికి ప్రభుత్వం ముందుకు వచ్చిందని. కానీ హైకోర్టు బల్డింగ్‌ను ఈ ప్రాంగణంలో కట్టవద్దని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. అగ్రికల్చర్ యూనివర్సిటీలో హైకోర్టు భవనాలను కట్టడం అంటే తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ రంగాన్ని తుంగలో తొక్కి వ్యవసాయ అభివృద్ధికి అడ్డుకట్ట వేయడమే అని, అదేవిధంగా గ్రామీణ విద్యార్థులకు విద్యను దూరం చేసి పరిశోధనలు జరగకుండా ప్రభుత్వం కుట్ర పూనుతుందని ఏబీవీపీ తెలియజేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి యూనివర్సిటీ భూములపై హైకోర్టుకు కేటాయించిన నిర్ణయం వెనక్కు తీసుకోవాలని, జీవో నెంబర్ 55ని వెనక్కి తీసుకోవాలని ఏబీవీపీ హెచ్చరిస్తుందన్నారు. మీకు అంత చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం కోకాపేట లాంటి ప్రదేశాల్లో వేల ఎకరాలు కబ్జాలు చేసిందని, మీకు దమ్ముంటే హైకోర్టు భవనం అక్కడ కట్టి చూపించాలని, యూనిర్సిటీ జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసిన యూనివర్సిటీ గుంట భూమి కూడా వదులుకోవడానికి సిద్ధంగా లేమని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుందని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని కట్టడాన్ని ఆపాలని, లేనిపక్షంలో ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని కార్యాచరణ రూపొందించి ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉదయ్, నాయకులు విజ్ఞాన్, కార్తికేయ, సత్య, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# జలహనుమాన్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తాం

### -కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి

**నర్సాపూర్, జనవరి 10.ప్రభాతవార్త:**

మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ శివారలో వెలిసిన శ్రీ జలహనుమాన్ ఆలయ అభివృద్ధి తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ పార్టీ ల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లు అన్నారు. బుదవారం జలహనుమాన్ ఆలయంలో యువజన కాంగ్రెస్ నాయకులు విజయ్ కుటంభ సభ్యులతో సత్యనారాయణ వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సత్యనారాయణ వ్రతం కు ఆహ్వానించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులుగౌడ్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజక వర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లు ఆవులరాజిరెడ్డి లు హాజరయ్యారు. ఈసందర్బంగా వారు జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేసి 51 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. ఈ మేరకు వారు ఆలయ ప్రాంగణం లో కలియ తిరిగి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూఆలయ ప్రాంగణంలో ఉన్న పాడుబడ్డ బావిని పూడ్చి వేయిస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది. అంతేగాక ఈ ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయం చేస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలోఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, మాజీ జడ్‌పిటీసి శ్రీనివాస్‌గుప్త, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మల్లేషం, శివ్వంపేట అధ్యక్షులు సుదర్శన్‌గౌడ్, యువజన కాంంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు చార్ల సందీప్, నర్సాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ ఉదయ్‌కుమార్, నర్సాపూర్ మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రెడ్డిపల్లి అశోక్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్, యుత్ కాంగ్రెస్ నాయకులు మణిదీప్, రాజుయాదవ్, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు శివప్రసాద్‌గౌడ్, ఓబిసి సెల్ మండల ఉపాధ్యక్షులు చందాగౌని మహేశ్‌గౌడ్, మోహన్‌దాస్‌గౌడ్, నాయకులు బాలరాజు, రాములుయాదవ్, బిక్షపతిగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



జలహనుమాన్ ఆలయంలో జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆంజనేయులుగౌడ్, ఆవుల రాజిరెడి, కాంగ్రెస్ నాయకులు తదితరులు

## గాజులు పెట్టుకోవాలనే మూఢ నమ్మకం జోరుగా ప్రచారం

**కొండపాక, జనవరి 10, ప్రభాతవార్త**

సంక్రాంతి పండుగ ఒక కీడులా వచ్చిందని దానికి ఇద్దరు కొడుకులున్న వారు ఒక్క కొడుకు ఉన్న వారికి గాజులు పెట్టించాలని ఒక మూడ నమ్మకం గత వారం రోజుల నుండి జోరుగా ప్రచారం జరుగుతుంది. మహిళలు గాజులు పెట్టుకొవడానికి ఇద్దరు కొడుకులున్న వారిని నాలుగురు ఐదుగురి నుండి కొన్ని డబ్బులు తీసుకొని ఐదు లేదా మూడు రకాల గాజులు పెట్టించుకొవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై సాయి పంతులును వివరణ కోరగా మహిళలు గాజులు పెట్టించుకొక పోతే ఎదో కీడు జరుగుతుందనే మాట వాస్తవం కాదని సంక్రాంతి పండుగలో ఎలాంటి దోషం లేదని తెలిపారు. భారత దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడలేని విధంగా ఒక్క మన తెలంగాణ ప్రాంతంలో మాత్రమే ఇలాంటి దుష్ప్రచారం జరుగుతుందని దానిని ఎవరు నమ్మవదన్ని కోరారు. శాస్త్రంలో, పంచాంగంలో ఎక్కడ కూడా గాజులు పెట్టుకొకపోతే కీడు జరుగుతుందని లేదన్నారు. సుహాసినిలకు ఒకవేళ గాజులు పెట్టించాలనుకుంటే ముత్తయిదువులను పిలిచి వాయనం లాగా ఇచ్చి మీ ఇంట్లో గాజులు పెట్టించాలని సూచించారు. శాస్త్రంలో ఉంటే ఎక్కడికక్కడ పండితులు, పురోహితులు, ప్రజలకు తెలియజేస్తారన్నారు. ఇలాంటి వదంతులను నమ్మి సమయం, డబ్బులను వృధా చేసుకొవద్దని ఆయన కోరారు. డిగ్రీలు, పీజిలు చదువుకున్న వారు సైతం ఇలాంటి మూడ నమ్మకాన్ని నమ్మడం విడ్డురంగా ఉందన్నారు. దీనిని ఎక్కువగా ప్రచారం చేస్తుంది చదువుకున్న మహిళలే కావడం విడ్డురంగా ఉందన్నారు. అంతే కాకుండా సంక్రాంతికి కొత్త అల్లుడిని పిలిపించుకొని పాలతో కాళ్ళు కడగాలని కూడా ప్రచారం జరుగుతుందని వీటిని ప్రజలెవ్వరు నమ్మవద్దని అది అంత తప్పుడు ప్రచారం అన్నారు.

## ఘనంగా ముగిసిన శ్రీ మల్లన్నజాతర ఉత్సవాలు




.నారాయణపూర్‌లోని శ్రీ మల్లన్న జాతరలో పాల్గొన్న ఒగ్గు కళాకారులు

**నర్సాపూర్ రూరల్, జనవరి 10.ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండల పరిదిలోని నారాయణపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా శ్రీమల్లన్న జాతర ఉత్సవాలను ఆ గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మల్లన్న జాతర ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, కాంగ్రెస్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ ఆవుల రాజిరెడ్డి లు వేరువేరుగా సందర్శించి శ్రీ మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. జాతర ఉత్సవాల్లో బాగంగా మూడు రోజులుగా గంగపటం, బోనాలు, దేవుని కళ్యాణం, బండ్లు తిరుగుట, బండిశిడి వంటి కార్యక్రమాలు జరుగగా బుదవారం పాచిబండ్ల ఊరేగింపుతో జాతర ఉత్సవాలు ముగిశాయి. ఈ మేరకు గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో, నియమ నిష్టలతో మల్లన్న జాతరను ఘనంగా జరుపకున్నారు. ఈ జాతరలో రాత్రి సమయాల్లో ఒగ్గుకథలు. వీధీ బాగవతాలు వంటి విప్రదర్శించడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ ఫాతీమా అబుబాయ్, ఒగ్గు పూజారులు పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలను ధ్వంసం చేసిన ఎక్సైజ్ పోలీసులు



గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ పోలీసులు

**కోహెడ, జనవరి 10, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని చంద్రనాయక్ తండాలోని ఓ ఇంటి పెరట్లో అక్రమంగా పెంచుతున్న 26 నిషేధిత గంజాయి మొక్కలను గుర్తించి సిద్దిపేట ఎక్సైజ్ పోలీసులు బుధవారం ధ్వంసం చేశారు. ఈ మేరకు ఇంటి యజమానిపై కేసు నమోదు చేయగా పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

## యువతలో కొత్త ఉత్సాహం నింపేలా కైట్ ఫెస్టివల్



కైట్ ఫెస్టివల్ ఏర్పాట్లను పరిశీలిస్తున్న బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు సంపత్‌రెడ్డి తదితరులు

**సిద్దిపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త :**

సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కోమటిచెరువు వేదికగా యువతలో కొత్త ఉత్సాహం నింపేలా..సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ యువత, విద్యార్థి విభాగం అధ్వర్యంలో ఈనెల 13న ఉదయం 10 గంటలకు కైట్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందని పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాల సాయిరాంలు తెలిపారు. బుధవారం కోమటిచెరువుపై కైట్ ఫెస్టివల్ కార్యక్రమ ఏర్పాట్లను వారు పరిశీలించి మాట్లాడారు. సిద్దిపేట అహ్లాదాన్ని అందించే కోమటి చెరువు నెక్లస్ రోడ్డు వేదికగా అద్బుతంగా కైట్ ఫెస్టివల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పాల్గొంటారని తెలిపారు. సిద్దిపేట యువత పెద్దయెత్తున పాల్గొని కైట్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కర్త రమేష్, రాంచందర్‌రావు, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి



కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌కు వినతి పత్రం అందజేస్తున్న డిడబ్ల్యుజెఎస్ నాయకులు

**సిద్దిపేట రూరల్, జనవరి 10, ప్రభాతవార్త :**

దళితుల అర్థికాభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని యదావిధిగా కొనసాగించాలని దళిత్ వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు జంగం రాజలింగం, ప్రధాన కార్యదర్శి మంద జనార్ధన్‌లు అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో సొసైటీ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం దళితుల అర్థిక ఎదుగుదల కోసం దళిత బంధు ప్రవేశపెట్టిందన్నారు. దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి దళితబంధు పథకాన్ని అమలు చేస్తారని అశిస్తున్నట్లు తెలిపారు. రెండో విడతలో అర్హులైన వారికి వెంటనే నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దళిత బంధు పథకాన్ని కొనసాగిస్తూ దళిత జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. లాభపేక్ష లేకుండా దళిత జర్నలిస్టులు నిరంతరంగా ప్రజాసేవకు అంకితమై పని చేస్తున్నారని తెలిపారు. దళితబంధు పథకాన్ని కొనసాగించి దళిత కుటుంబాలను అదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో డిడబ్ల్యుజెఎస్ ప్రతినిధులు చంద్రం, రంగరాజు, రాజు, ప్రభుదాస్, బాపురావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్‌ను కలిసిన జహంగీర్ హుస్సేన్



మంత్రి దామోదర రాజనర్సింహను సన్మానిస్తున్న జహంగీర్ హుస్సేన్

**శివ్వంపేట, జనవరి10 ప్రభాతవార్త:**

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్ హుస్సేన్ బుధవారం మంత్రి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో జరుగుతున్న తాజా పరిస్థితులపై ఇద్దరి మధ్య చర్చించుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో అనేక సంవత్సరాలుగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సీనియర్ నాయకులు జహంగీర్ హుస్సేన్‌ను మంత్రి దామోదర రాజనర్సింహ అభినందించారు. ముందు ఊహించిన విధంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగిందని జహంగీర్ హుస్సేన్ అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక సీట్లు సాధించడం ఖాయమని వారు అన్నారు. అనంతరం జహంగీర్ హుస్సేన్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డిని కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలుపడం జరిగింది. మంత్రిని కలిసిన వారిలో సద్దాం హుస్సేన్, అన్వర్ హుస్సేన్, రౌషన్, అంజత్ ఖాన్ తదితరులు ఉన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన నర్సారెడ్డి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న తూంకుంట నర్సారెడ్డి

**గజ్వేల్ టౌన్, జనవరి 10 (ప్రభాతవార్త):**

కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, గజ్వేల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నేత నాగరాజు, నాయకుడు మహ్మద్ ఫారూక్ జానీ, మన్నె కృపానందంల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాయిని యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మద్దూరి మల్లారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి మహ్మద్ ఇక్బాల్, నాయకులు గోపాల్‌రావు, ప్రేమ్‌కుమార్, మహంకాళి చంద్రం, సంగుపల్లి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆర్థిక స్వావలంబనే రోటరీ క్లబ్ ధ్యేయం



మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న బాబుగౌడ్

**ములుగు, జనవరి 10 (ప్రభాతవార్త):**

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా రోటరీ ఇంటర్నేషనల్ పనిచేస్తుందని రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ అధ్యక్షుడు కుక్కల బాబుగౌడ్ అన్నారు. బుధవారం ములుగు మండలంలోని తునికిబొల్లారంలో హెల్ప్ టు నీడి సహకారంతో రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంను ప్రారంభించడంతో పాటు మహిళలకు మూడు కుట్టు మిషన్‌లు అందించారు. ఈ సందర్భంగా బాబుగౌడ్ మాట్లాడుతూ స్వయం ఉపాధి వైపు మహిళలను మళ్ళించేందుకు పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి మహిళ ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడే వారి కుటుంబం ప్రగతి సాధిస్తుందన్నారు. అనంతరం హెల్ప్ టు నీడి సంస్థ వ్యవస్థాపకులు సీఎస్ మహేష్‌రావు పంతులు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ గజ్వేల్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహిళలకు మరిన్ని కుట్టు మిషన్‌లు ఇప్పించడం జరుగుతుందని వెల్లడించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మెంబర్ అట్రాక్షన్ చైర్మన్ కొడాలి చంటి, వాటర్ మరియు శానిటేషన్ చైర్మన్ కుంట కరుణాకర్‌రెడ్డి, పూర్వ అధ్యక్షుడు జగదీశ్వర్, బాపురెడ్డి, సభ్యులు చిట్టిరెడ్డి, అశోక్, వెంకటేష్‌గౌడ్, అశోక్‌రెడ్డి, గ్రామ పెద్దలు మోహన్‌రెడ్డి, స్వరూపరెడ్డితో పాటు మహిళలు పాల్గొన్నారు.

## వాహనాలను ఢీకొన్న ఇన్నోవా కారు

### -మహిళకు తీవ్ర గాయాలు

**రామచంద్రాపురం, జనవరి 10, ప్రభాతవార్త:** అజాగ్రత్తగా కారును తోలుతూ పలు వాహనాలను ఢీకొన్న సంఘటలో ఓ మహిళకు తీవ్ర గాయాలు (కాలు విరిగింది) కాగా మరికొందరు స్వల్ప గాయాలకు గురైన సంఘటన బుధవారం మధ్యాహ్నం రామచంద్రాపురం పోలీసు ఠాణా పరిధిలో జాతీయ రహదారిపై చోటు చేసుకుంది. రామచంద్రాపురం పోలీసుల కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మధ్యాహ్నం 12.30 గంటల ప్రాంతంలో సుమ బింధు (32) తన స్కూటీపై అశోక్ నగర్ నుంచి పటాన్‌చెరు వైపు వెళుతుండగా మార్గ మధ్యలో బీరంగూడ కమాన్ సమీపంలోని యూటర్న్ వద్దకు చేరుకోగానే అటు వైపుగా వేగంగా దూసుకువచ్చిన ఇన్నోవా క్రిస్టా కారును వికారాబాద్ జిల్లా మోమిన్‌పేటకు చెందిన డ్రైవర్ నవీన్‌కుమార్ స్కూటీని ఢీకొనడంతో పాటు ఒక ట్రాలీని, ఆటోను, మరో రెండు స్కూటీలను ఢీకొన్నాడన్నారు. తీవ్ర గాయాలకు గురైన సుమ బింధు ను చికిత్స నిమిత్తం పనేసియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. క్షతగాత్రురాలు సుమ బింధు భర్త పామర్తి శ్యామ్ శ్రీనివాస్ ఫర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## రంజోల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెన్షన్

**జహీరాబాద్, జనవరి 10, ప్రభాతవార్త:** రంజోల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎం కృష్ణవేణిని సస్పెన్షన్ చేస్తూ రాష్ట్ర గురుకుల పాఠశాల సెక్రటరి నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. నాలుగు రోజుల క్రితం పాఠశాలలో ఇంటర్ విద్యార్థిని మండలంలోని తుంకుంట గ్రామానికి చెందిన స్వప్న ఆత్మహత్య చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. విద్యార్థిని ఆత్మహత్యపై విచారం నిర్వహించి అధికారులు అందచేసిన నివేదికను పురష్కరించుకుని ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేశారు.

## విలేకరులపై సర్పంచ్ దాడి

**హత్నూర, జనవరి 10, ప్రభాతవార్త:** హత్నూర మండల విలేఖరులతో తుర్కల ఖానాపూర్ సర్పంచ్ చంద్రగౌడ్ బుధవారం దాడి చేశారు. సర్పంచ్ విలేఖరులపై దాడి చేయడమే కాకుండా పాత్రికేయుల బైక్, సెల్ ఫోన్ లాక్కుని దౌర్జన్యం చేశారు. దాడికి గురైన విలేఖరులు పోలీసు ఠాణాలో పిర్యాదు చేశారు. వార్త సేకరణ కొరకు మండలంలని తహెర్జాన్‌పేట గ్రామ శివారులో ఓ ఫిల్టర్ వార్త సేకరణకు ఫోటోలు తీస్తున్న విలేఖరులు వెంకటేష్, ప్రభాకర్, బిక్షపతిలను పత్రికలో రాయలేని విధంగా దుర్భాలాడుతూ అడుక్కుతినే వారు దిక్కున చోట చెప్పుకోండిరా ని కులాల పేరుతో దూషిస్తూ లారీతో తొక్కించి చంపేస్తానని బెదిరించాడన్నారు. దాడి చేసి అనుచిత వాఖ్యలు చేయడమే కాకుండా కులం పేరుతో దూషించిన సర్పంచ్ చంద్రగౌడ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసు ఠాణాలో ఫిర్యాదు చేశమని సదరు విలేఖరులు వివరించారు.